'రాగిడి' లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేస్తాం

లక్ష్మారెడ్డిని సన్మానించిన సర్వబాబు యాదవ్

రామంతాపూర్, మార్చి 24 : బీఆర్ఎస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపునకు కృషి చేస్తానని రామంతాపూర్ యాదవ సంఘం మాజీ అధ్యక్షులు సర్వబాబు యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన రాగిడిని కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డి మధురా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారన్నారు. మంచి పేరు ఉన్న వ్యక్తి రాగిడి గెలుపు ఖాయమన్నారు.

విద్యార్థులకు అభినందనలు

ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ రాష్ట్రీయ మిలిటరీ స్కూల్ 6వ తరగతి ఎంట్రన్స్‌లో దేశవ్యాప్తంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన దమ్మాయిగూడ క్రాంతి కీన్ కోచింగ్ విద్యార్థులను సత్కరించి అభినందిస్తున్న జిల్లా మాజీ డీఆర్‌డీఓ పద్మజారాణి,ఎన్‌సీఆర్‌టీ సభ్యులు ఉమా,స్కూల్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ కల్యాణి, వెంకటేశ్, సిబ్బంది.పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు. –మేడ్చల్ కలెక్టరేట్, మార్చి 24

ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

మట్టలతో పురవీధుల్లో తిరుగుతున్న క్రిస్టియన్లు

జవహర్‌నగర్, మార్చి 24: ఏసుక్రీస్తు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాస్టర్ కొమ్మే ప్రభుదాస్ అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్ అరుంధతినగర్‌లో జీసస్ ఆర్మీ మినిస్ట్రీస్ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం క్రిస్టియన్‌లు మట్టలను పట్టుకుని పురవీధుల్లో ఊరేగింపుగా పయణించారు. ఈ కార్యక్రమంలో రాజేష్, ప్రభుదాస్, నవీన్, ఝాన్సీ, రాజశేఖర్, సత్యం, రాజేందర్, ప్రభాకర్ స్థానికులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీటీసీలు

శామీర్‌పేట,మార్చి 24: క్రీడల్లో గెలుపోటములు సహజమేనని ఎంపీటీసీలు నాగరాజు, సాయిబాబు అన్నారు. లాల్‌గడి మలక్‌పేట గ్రామంలో ఆదివారం శ్రీగణేశ్ ఫ్రెండ్లీ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దళిత సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంకి మల్లేశ్, నాయకులు మాధవరెడ్డి, మహేశ్, శంకర్, ఎల్లమ్మ్య, నాగేశ్‌గౌడ్, వెంకటేశ్, స్పాన్సర్స్ కృష్ణ, స్వామి, పోచయ్య, భాస్కర్, నర్సింహ, యాదగిరి, రమేశ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

ఆర్థికసాయం చేస్తున్న నాయకుడు వెంకటేశ్ ముదిరాజ్

కీసర, మార్చి 24: మృతుల కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటామని కీసర మండల బీఆర్ఎస్ నాయకుడు వెంకటేశ్ ముదిరాజ్ తెలిపారు. కీసర అనుబంధ గ్రామమైన కీసరదాయరలో కబీర్‌దాస్ స్వామి మృతిచెందాడు. నాయకపు వెంకటేశ్ అక్కడికి వెళ్లి వారి కుటుంబీకులను పరమార్శించి వారికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణాకి దాతల విరాళం

శామీర్‌పేట, మార్చి 24: తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని తూంకుంట మల్లికార్జునస్వామి ఆలయ నిర్మాణం కోసం దాతలు కాసుల ఈశ్వర్‌గౌడ్ రూ. 1 లక్ష, ఎద్దు కుమార్‌యాదవ్ రూ.51 వేలు విరాళంగా యాదవ సంఘం, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేశారు.

శ్వేత అంత్యక్రియలు పూర్తి

చర్లపల్లి, మార్చి 24: ఆస్ట్రేలియాలో హత్యకు గురైన శ్వేత అంత్యక్రియలు ఆదివారం ముగిశాయి. ఈ నెల 7వన ఆస్ట్రేలియాలో భర్త చేతిలో హత్యకు గురైన శ్వేత మృతదేహం హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించిన విషయం విధితమే. ఆదివారం ఉదయం శ్వేత మృతదేహం ఏఎస్‌రావునగర్‌కు చేరుకోవడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మల్లాపూర్‌లోని శ్మశానవాటికల్లో అంత్యక్రియలను పూర్తి చేశారు. అంత్యక్రియల్లో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పావనీమణిపాల్‌రెడ్డి, రామారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

శ్వేత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ కార్పొరేటర్ పావనీమణిపాల్‌రెడ్డి తదితరులు

ముస్లింల సంక్షేమానికి కృషి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చర్లపల్లి, మార్చి 24: నియోజకవర్గ పరిధిలోని ముస్లింల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని జామా మసీద్ ఏ మహ్మదీయంలో లయన్ మహమ్మద్ రియాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రంజాన్ సందర్భంగా 500వందల కుటుంబాలకు నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని మసీద్‌ల వద్ద సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యంగా పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు తాగునీరు ఏర్పాట్లుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ముస్లిం మైనార్టీల ప్రతినిధి లయన్ మహమ్మద్ రియాజ్ ముస్లిం సంక్షేమానికి పలు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రామారావు, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడు బద్రుద్దీన్, నాయకులు మహేశ్‌గౌడ్, రహీం,ముస్లిం మైనార్టీ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తదితరులు


కుతుబ్ షాయి మజీద్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి.

నైతిక విలువలు పెంపొందించాలి

ఉప్పల్: విద్యార్థులకు విద్యతోపాటుగా నైతిక విలువలు నేర్పించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. నాచారంలోని సెయింట్ ఫాయిస్ డిగ్రీ అండ్ పీజీ మహిళా కళాశాల 30వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థినులు ఉన్నత చదువులు చదువుకొని ఉన్నతస్థితికి చేరుకోవాలన్నారు. మహిళలకు విద్య అందించడం ద్వారా కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.విద్యకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం చాలా అవసరమన్నారు. ట్రస్టు ద్వారా ఎంతోమందికి ఉచితంగా చదువుకునే విధంగా సేవలు అందిస్తున్నామన్నారు. ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రొత్సహిస్తూ, వారికి అండగా నిలుస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సిస్టర్ జపమా ల, ప్రిన్సిపాల్ సిస్టర్ డా.విశాంగిని, కరస్పాండెంట్ సిస్టర్ అల్ఫోన్సా పోతిరెడ్డి, నేతలు సాయిజెన్ శేఖర్, శిరీషరాణి, తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఆత్మస్థైర్యాన్నిస్తుంది

మల్లాపూర్: విద్యార్థులు చదువుతో పాటు కరాటే నేర్చుకోవడం పట్ల ఆత్మస్థైర్యంతో పాటు శారీరకంగా మానసింగా ఉల్లాసంగా ఉంటారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మల్లాపూర్ డివిజన్ జీహెచ్ఎంసీ పార్కులో భవానీ షోటోకన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ కరాటే విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ బహుమతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, జెర్రి పోతుల ప్రభుదాస్‌లతో కలిసి విద్యార్థులకు సర్టిఫికెట్‌లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రాండ్ మాస్టర్ కత్తుల పృథ్వీకుమార్, నాయకులు కత్తుల రాజ్‌కుమార్, ఉల్లెం బాల్‌రాజ్, సాయికుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

రామంతాపూర్: రామంతాపూర్ ప్రధాన రహదారిలో ఉన్న కుత్‌షాహి మజీద్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన రంజాన్ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముస్తాక్, సర్వ బాబు యాదవ్,సూరం శంకర్ పాల్గొన్నారు.

ముస్లింల కుటుంబాలకు నిత్యావసరాలు అందజేసిన ఎమ్మెల్యే 'బండారి'

కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే బండారి

రజకుల సంక్షేమానికి పెద్దపీట

మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రవణ్ తదితరులు

నేరేడ్‌మెట్, మార్చి 24: రజకుల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. గౌతంనగర్ డివిజన్ జ్యోతినగర్ ధోభీఘాట్‌లో గతవారం గుర్తుతెలియని వ్యక్తులు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన సంగతి విధితమే. ఆదివారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకున్నారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహం తిరిగి పునర్మించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జ్యోతినగర్ ధోభీఘాట్‌లో రజకులకు మౌలిక వసతులు సమకూర్చేందుకు కృషి చేస్తామన్నారు. మినీట్యాంక్‌బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కరణం గోపి, వగ్గ చంద్రశేఖర్, కృష్ణమూర్తి, సతీష్, అఖిల భారత ధోభీసంఘం నాయకులు శంకర్, సంపత్, సత్యనారాయణ, దుర్గాప్రసాద్, జైరామ్ కిరణ్, శ్రీకాంత్, తిరుపతి, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల ఘర్షణ

పీర్జాదిగూడ,మార్చి 24: మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. డీజే పాటల విషయంలో తలెత్తిన వివాదం చిలికిచిలికి గాలివానగా మారి, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. సోమవారం హోలీ పండుగను పురస్కరించుకొని మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చెంగిచెర్ల పిట్టల బస్తీవాసులు డీజే పాటలు పెట్టి, సంబురాలు జరుపుకుంటున్నారు.ఓవర్గం వారు డీజే పాటలు ఆపేయ్యాలని చెప్పడంతో ఇరువర్గాల మధ్య మాటమాట పెరిగి, బాహాబాహీ జరిగింది. ఈ ఘర్షణలో కాలనీవాసులకు గాయాలయ్యాయి.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు అడ్డుకున్నారు.

బీజేపీని గెలిపిద్దాం

కేపీహెచ్‌బీ కాలనీ, మార్చి 24 : దేశం కోసం, ధర్మం కోసం పాటుపడేది ఒక్క బీజేపీయేనని,ప్రధాని నరేంద్రమోదీని మరోసారి ప్రధానమంత్రిని చేసేందుకు ఆశీర్వదించాలని మల్కాగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో నిర్వహించారు.

రమా సహిత సత్యనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు షురూ..


బ్రహ్మోత్సవాల పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్

రామంతాపూర్,మార్చి 24: రామంతాపూర్‌లోని ఇందిరానగర్‌లోని రమా సహిత సత్యనారాయణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ప్రారంభమయాయి. విశ్వక్సేన పూజ, అంకురారోపణం, స్వామి వారికి అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలోఆలయ చైర్మన్ కోట్ల నర్సింహారెడ్డి, ముత్తినేని జగదీశ్,సంకూరి కుమార స్వామి, నారాయణదాసు, సంతోష్‌గుప్తా, కామేశ్వర్‌రావు,దేవా,తిరుపతయ్య, భీమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక రంజాన్

జవహర్‌నగర్, మార్చి 24: మతసామరస్యానికి ప్రతీకగా రంజాన్ పండుగ నిలుస్తుందని మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జితోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఆదివారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో మైనార్టీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వజ్రేష్‌యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో న్యూ హఫీజ్‌పేట్‌లో ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న పోలీసులు

న్యూ హఫీజ్‌పేట్‌లో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

మాదాపూర్, మార్చ్ 24: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మాదాపూర్ డీసీపీ వినీత్ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం రాత్రి న్యూ హఫీజ్‌పేట్‌లో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. డీసీపీ వినీత్, అడిషనల్ డీసీపీ జయరాంతోపాటు మియాపూర్ ఏసీపీ, ఎస్ హెచ్ఓ, చందానగర్, ఆర్‌సీపురం, కొల్లూర్ పోలీసులు సీఐఎస్ఎఫ్ బెటాలియన్‌తో కలిసి హఫీజ్‌పేట్‌లోని సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ... పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చర్యలు తీసుకుంటామని, నిబంధనలకు విరుద్ధంగా పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సమస్యాత్మక ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కృషి చేస్తామన్నారు. ఓటర్లు ఎటువంటి భయభ్రాంతులకు గురికాకుండా బందోబస్తు చేపట్టనున్నట్లు డీసీసీ చెప్పారు.

దశలవారీగా అభివృద్ధి పనులు చేస్తాం..

బోడుప్పల్, మార్చి24: బోడుప్పల్ నగరపాలక సంస్థ 4వ డివిజన్‌లో అభివృద్ధి పనులు దశలవారీగా పూర్తిచేస్తామని స్థానిక కార్పొరేటర్ కొత్త స్రవంతికిశోర్‌గౌడ్ తెలిపారు. ఆదివారం అనఘాపురి కాలనీలో జరుగుతున్న రూ.10లక్షల నిధులతో నిర్మిస్తున్న భూగర్భడ్రైనేజీ పనులను స్థానిక నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. పనుల్లో నాణ్యతపాటించాలని, త్వరగా అం దుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.కార్యక్రమంలో నాయకులు కిశోర్ గౌడ్, కాలనీ అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సదాశివ, అబ్బసాయిలు, రవిచంద్ర, బాలరాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

నల్లనర్సింహారెడ్డిలో టెక్‌ఫార్మా సంపతి ముగింపు

ఘట్‌కేసర్,మార్చి24: ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధిలోని నల్ల నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న టెక్‌ఫార్మా సంపతి కార్యక్రమం ఆదివారంతో ముగిసింది.ఈ సందర్భంగా పలు నూతన ఆవిష్కరణలు విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్పోర్ట్స్,సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులలకు ముఖ్య అతిథిగా హాజరైన ఏకం ఐఏఎస్ అకాడమి ప్రతినిధి ఒబెరాయ్ జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కృష్ణారెడ్డి, అధ్యాపకులు,విద్యార్థులు ఉన్నారు.

నేటినుంచి ఆలయ వార్షికోత్సవం

జగద్గిరిగుట్ట, మార్చి 24 : రంగారెడ్డినగర్ డివిజన్ ఏపీ హౌసింగ్‌బోర్డు కాలనీ రేణుకాఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు ఈనెల 25 నుంచి 30వరకు జరగనున్నాయి. ఈ వేడుకల్లో భాగంగా సోమవారం అంకురార్పణ, గణపతిపూజతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయి. ఈనెల 26న గణపతి, మృత్యుంజయ హోమాలు, 30న చండీ, శాంతిహోమాలు, మహాకుంబాభిషేకం ఉంటాయి.

3కే రన్‌కు అనూహ్య స్పందన..

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కార్పొరేటర్ రావుల శేషగిరిరావు

దుండిగల్,మార్చి24 : గాజులరామారం డివిజన్, మిధులానగర్‌లో ఆదివారం ఉదయం నిర్వహించిన 3కే రన్/వాక్ పోటీలకు మంచిస్పందన లభించింది. మిధులానగర్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రన్‌ను కార్పొరేటర్ రావులశేషగిరిరావు ప్రారంభించగా.. స్థానిక కాలనీవాసులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మిథిలా నగర్ వాటర్ ట్యాంక్ నుండి ప్రారంభమైన ఈ రన్.. ప్రగతినగర్ వరకు,తిరిగి అక్కడి నుండి వాటర్ ట్యాంక్ వరకు కొనసాగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి రోజు కొద్దిసేపు నడక/పరిగెత్తడంలో ఎన్నో ఆరోగ్యప్రయోజనాలు ఉన్నాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా 3కే రన్/నడక పోటీల్లో పాల్గొన్న వారికి పలు ఫార్మా, మెడకల్ సంస్థలు వైద్యపరీక్షలు నిర్వహించారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణను కలిసిన యువకులు

దుండిగల్, మార్చి 24 : ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని మౌలిక వసతులు కల్పించేందుకు ఎల్లవేళలా కృషి చేయడమే కాకుండా స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. ఆదివారం నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలవాసులు శంభీపూర్ కార్యాలయంలో ఆయనను కలిసి,స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

ఉపాధి అవకాశాలపై అవగాహన

నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంఎల్‌ఆర్ఐటీ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

దుండిగల్,మార్చి24: అపెక్స్‌ఎస్డీజీ, చౌక్ ప్లాట్ ఫాం, మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎంఎల్‌ఆర్ఐటీ) కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం కూచారం గ్రామంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన, అవకాశాలపై అవగాహన కల్పించారు. దాదాపు 100మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధిమార్గాలపై పలు సూచనలు చేసి, వారికి సరైన ఉద్యోగాలు కల్పించేందుకు అప్లికేషన్లు తీసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ జాబ్ ఫెయిర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పదవ తరగతి, ఇంటర్ చదివిన యువతకు వారి అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చౌక్‌ప్లాట్ ఫాం ఫౌండర్ అభిషేక్ గుప్తా, అపెక్స్ ఎస్డీజీ ఫౌండర్ మెంబర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధీర్ కుమార్, నేచర్ ఐకాన్ యువత, ఎంఎల్‌ఆర్ఐటీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. కాగా.. తమ కళాశాల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యతను పెంపొందించేందుకు శిబిరం ఏర్పాటు చేయడంపట్ల కళాశాల వ్వవస్థాపక కార్యదర్శి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రిరాజశేఖర్‌రెడ్డి, కళాశాల చైర్మన్ మర్రిలక్ష్మణ్‌రెడ్డి, వలంటీర్లను అభినందించారు.

ఆకట్టుకున్న భరతనాట్యం..

వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో పలువురు నృత్యకారులు తమ ప్రదర్శనలతో అలరించారు. ఇందులో భాగంగా ఐశ్వర్య వల్లి తన శిష్య బృందంతో ప్రదర్శించిన భరతనాట్య నృత్యాలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో నృత్యకారులు ఆరాధ్య, ప్రవళిక, తన్వీ, శ్రిష్టి, సాహితి, కుసుమితలు పుష్పాంజలి, గరుడగమనా అంశాలను ప్రదర్శించి అలరించారు.

– కొండాపూర్, మార్చి 24

PUBLIC NOTICE

It is here by informed to all general public that my client K.PUSHPALATHA W/o K.VINOD KUMAR D/o MAMINDLA MALLESH had lost her original "SALE DEED" made in the year of 1988 and OFFICE OF THE DISTRICT REGISTRAR OF ASSURANCE, Medchal-Malkajgiri, Sale Deed No. 592/1988, Dated: 05-02-1988., Pertaining Plot bearing Nos.10 and 11 (Parts) total admeasuring 150 Sq.Yds or 125.4 Sq Mtrs. in Survey Nos. 105, 106 and 108 covered under Block No.13, Backside of Police Station, Situated Medchal Village and Gram Panchayat, Medchal Mandal, Medchal-Malkajgiri District (now). while she was walking on the road area of Medchal the documents are slipped by the hand and she was not noticed.

If any person or persons finds the said document that is Sale Deed No. 592/1988. The same maybe handed over to the undersigned as a law abiding citizen. Further said document shall not be abused or misused or otherwise utilized by the unauthorised person makes misuse of it, the same shall not bind my client.

Sd/- P.KAMALA KUMARI
Advocate
25-36/5/2, Mallikarjuna Nagar,
R.C.Puram, Sangareddy Dt.
Phone No.9502081966.